

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 26 ఆగస్టు 2025 | పేజీలు : 10




## 161 జాతీయ రహదారిపై అండర్‌పాస్‌లు

ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం ఎన్‌ఎచ్‌ఏ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన మంత్రి దామోదర్

నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, అవసరమైన చోట

అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలని పలుమార్లు నేషనల్ హైవే అథారిటీకి విజ్ఞప్తి చేసిన మంత్రి..

ఈ నేపథ్యంలో అండర్‌పాసుల, ఫ్లైఓవర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎన్‌హెచ్‌ఏఐ..

## వనమహోత్సవం 100 పూర్తి చేయాలి



-ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం

-స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణ

-అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

# పడకేసిన పారిశుద్ధ్యం

నెల రోజులుగా గ్రామంలో జరగని చెత్త సేకరణకు

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం, ఎక్కడికక్కడ నిండుకున్న మోరీలు

మురుకు కూపపు కంపులో పల్లె వాసులు, పత్తాలేని పంచాయతీ కార్యదర్శి

తరుచూ వ్యాధులు బారిన పడుతున్న గ్రామస్తులు

ఆమ్లెట్ గ్రామం కావడంతో ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆవేదన



# ఘనంగా పాదపూజ

**తొగుట ఆగస్టు25 (ప్రజా జ్యోతి )** మండలంలో సుహాసిని పాదపూజ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో పూజ స్వామీజీలు శంకర్ స్వామీజీ, అంబికా శివయోగి స్వామీజీ, విశ్వత్మానందగిరి స్వామీజీ, మాన్య శ్రీదేవు జీ రావత్ విశ్వహిందూ పరిషత్ అఖిలభారత కార్యదర్శి( అఖిల భారతీయ సమరసత ప్రముఖ్ ) మాన్యశ్రీ భోజన పల్లి నరసింహమూర్తిగారు ప్రాంత అధ్యక్షులు మాన్యశ్రీ మోహన్ రావు ప్రాంత ఉపాధ్యక్షులు, మాన్యశ్రీ ధనుంజయ తెలంగాణ రాష్ట్ర సామాజిక సమరసత ప్రముఖ్, పాల్గొని మార్గదర్శనం చేశారు హిందుత్వంలో అందరము కలిసిమెలిసి అన్నదమ్ముల వలె జీవించాలి మన ధర్మములో అస్పృశ్యతో అంటరానితనంకు తావులేదు సమానత్వమే సనాతన ధర్మమని మన వేదాలు ఉపనిషత్తులు తెలుపుతున్నాయి గ్రామాలలో దేవాలయం అందరికీ దేవాలయ ప్రవేశం లభించాలి అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేయాలి, హిందువులందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే ప్రపంచం శాంతియుతంగా ఉంటుంది రాజకీయాల కతీతంగా కుల వర్గ వర్ణభేదం లేకుండా జీవించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో



151 మంది తొగుట మండలంలోని దళిత మాతృమూర్తులు పాల్గొన్నారు, పూజ్య స్వామీజీలు, పరిషత్ పెద్దలు, ప్రభాకర్ రెడ్డి , విభీషణ్ రెడ్డి వేల్పుల స్వామి, బొడ్డు నరసింహులు ఇతర పెద్దలందరూ పాద పూజ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించలేని అసమర్ధ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

ɔమండల బీఆర్ఎస్ నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ దీటి రాజు



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 25 :** రైతులు యూరియా కోసం నిద్రాహారాలు మాని, ఆధార్ కార్డులతో లైన్ లో నిలబడే దౌర్భాగ్యపు పరిస్థితిని ఈ ప్రభుత్వాలు తీసుకువచ్చాయని మాజీ ఏఎంసీ డైరెక్టర్ మండల బీఆర్ఎస్ నాయకులు దీటి రాజు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ మయం చేయాలనే ఆలోచనతో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రైతులపై కక్ష సాధింపు చేస్తున్నాయన్నారు. కరోనా కష్టకాలంలో లేని రసాయనాల కొరత ఇప్పుడు ఎలా ఏర్పడిందని, రైతులకు ఎరువులపై సబ్సిడీలు ఇస్తే ప్రభుత్వల పై భారం పడుతుందని కావాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని అన్నారు. గత పదేళ్ల కాలంలో కేసిఆర్ ప్రభుత్వం రైతులను కడుపులో పెట్టి చూసుకుంటే, నేడు ఈ ప్రభుత్వాలు రైతుల కడుపు మాడ్చుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీసం రాష్ట్రానికి ఎంత యూరియా అవసరమో కూడా అవగాహన లేదని, ఢిల్లీకి వెళ్తున్న అని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమి లేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, కనీసం రైతులకు యూరియా కూడా అందించలేదని, రాబోయే రోజులలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# రేషన్ డీలర్ల జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం

**?-జిల్లాలోని 686 మంది డీలర్ల ఆమోదం**

**?-అధ్యక్షులుగా వంగరి నాగరాజు**

**సిద్దిపేట, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):-?** రేషన్ డీలర్ల జిల్లా ఎన్నికలు సోమవారం నాడు ఏకగ్రీవం అయ్యాయి. సోమవారం సిద్దిపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికల్లో 686 మంది డీలర్లు పాల్గొనగా ఎన్నిక ఏకగ్రీవానికి అందరూ ఆమోదం తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గా వంగరి నాగరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 22న మినేషన్ దాఖలు చేయగా, ఈనెల 25న విత్ డ్రా కార్యక్రమం ముగిసింది అనంతరం జిల్లాలో ఉన్న 26 మండలాల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో 686 మంది రేషన్ డీలర్ ఆమోదంతో అధ్యక్ష కార్యదర్శుల కోశాధికారి పదవులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా వంగరి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా షబానా తాబుసం అజీజ్, కోశాధికారిగా జూలూరి నాగభూషణం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో 26 మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు. ?ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా బెజ్జంకి వెంకటేశం,



రవీందర్, లక్ష్మారెడ్డి, పద్మానరేందర్, వజ్రకన్, నరసింహారెడ్డి, తిరుపతి ,లక్ష్మణ్ ,సాయిలు రమేష్, చంద్రం, రమేష్ తదితర డీలర్లు పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు వంగరి నాగరాజు మాట్లాడుతూ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి నీటిలో పడి మృతి



చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 25మండల పరిధిలోనిపెద్ద కోడూరు గ్రామానికి చెందిన అనరాశి రాజు(22) తండ్రి సత్తయ్య కుమారుడుది మానసిక స్థితి సరిగ్గా ఉండదు సోమవారం పెద్ద కోడూరు ఎల్లమ్మ గుడి వద్ద నీటి గుంతలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు అక్కడికి వచ్చిన గ్రామస్తులు చూసి అతని తండ్రికి తెలుపగా వెంటనే వారు వచ్చి 108 అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే చనిపోయినట్లుగా ధ్రువీకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ ఎండి సైఫ్ అలీ

## వికలాంగులకు హామీలను నెరవేర్చాలి



**నంగునూరు ( ప్రజా జ్యోతి )** సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు కట్కూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అలవి కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వాటిని గాలికి వదిలి చేతకాని పాలనను సాగిస్తోందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి రాజయ్య, దేవులపల్లి కనకయ్య లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల వేళలో వికలాంగులకు పెన్షన్ రూ.4 వేల రూ.6 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని ఆరోపించారు. వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. సిఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో వికలాంగులతో కలిసి సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు

## గుండెపోటుతో యువకుడు మృతి

**అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు**



**చిన్నకోడూరు, ఆగస్టు 25:** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అల్లుడు, చిన్నకోడూరు గ్రామానికి చెందిన జంగపల్లి మణివర్మ గుండెపోటుతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మణివర్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మణి వర్మ అంత్యక్రియల్లో పాల్గొని హరీష్ రావు ఎర్రోళ్ల శ్రీనివాస్ ను పరామర్శించి ఓదార్చారు. ఎదిగే వయస్సు కొడుకుని కోల్పోయిన తల్లి తండ్రులను, శోక సంద్రంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చారు. అధైర్య పడొద్దని మనోధైర్యాన్ని ఇచ్చారు. వీరి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, మాజీ కాముని ఉమేష్ చంద్ర, తదితరులు నాయకులు ఉన్నారు

# డీలర్ల కమిషన్లు వెంటనే రిలీజ్ చేయాలి.

?- ఐదు నెలల కమిషన్ పెండింగ్

?- తాహశీల్దార్ నిర్మలకు వినతిపత్రం అందజేత.

?? జగదేవపూర్ : ఆగష్టు 25(ప్రజాజ్యోతి) ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ పంపిణీ కమిషన్ వెంటనే విడుదల చేయాలని జగదేవపూర్ మండల అధ్యక్షులు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెక్కల రమేష్ అన్నారు. సోమవారం జగదేవపూర్ మండల తహశీల్దార్ నిర్మలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్న రేషన్ డీలర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తూ, రేషన్ డీలర్ల ను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఐదు నెలలుగా కమిషన్ విడుదల లేకపోవడంతో రేషన్ డీలర్ ల పై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఒకేసారి మూడు నెలల బియ్యం కోట పంచడంలో సక్సెస్ అయిన ప్రభుత్వం, రేషన్ డీలర్లకు మొండి చేయి చూపడం సరికాదన్నారు. ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ తో సుమారు ఒక్కో డీలర్ కి అదనంగా 15 వేల ఖర్చయిందని పేర్కొన్నారు. ఖర్చులు పెట్టి ఐదు నెలలు గడుస్తున్న ఆదాయం లేక డీలర్లు సతమతమవుతున్నారన్నారు. సంబంధిత మినిస్టర్, కమిషనర్లకు,



వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. అందువల్ల రేషన్ డీలర్ల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లే కార్యక్రమం ప్రారంభించామన్నారు. సెప్టెంబర్ 1 వరకు కమిషన్ రేషన్ డీలర్ అకౌంట్లో జమ చేయకపోతే రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు సమ్మె నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల అన్నపూర్ణ నర్సింలు రేషన్ డీలర్ కృష్ణమూర్తి, అనంతం, వెంకటేష్, సంజీవులు, పద్మా నరసింహారెడ్డి, శ్రీనివాస్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్య బోధన ద్వారా విద్యార్థులకు నైపుణ్యం

ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి

**రాయపోల్, ఆగస్టు 25 ప్రజా జ్యోతి:** రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం) మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తాము రూపొందించిన టీఎల్ఎంను ప్రదర్శించారు. తరగతి గదిలో ఈ మెటీరియల్ ను ఎలా ఉపయోగించి పాఠ్యాంశాలు బోధిస్తున్నారో వివరించారు. ఈ అంశాలపై ఉపాధ్యాయులందరూ చర్చించుకున్నారు. టీఎల్ఎం మేళాకు ముఖ్యఅతిథిగా సెక్టోరల్ ఆఫీసర్ ఎం.రమేష్ హాజరయ్యారు. టీఎల్ఎం పిల్లల అభ్యసన అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, అందరూ ఉపాధ్యాయులు దీన్ని ఉపయోగించి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. టీఎల్ఎం తక్కువ ఖర్చుతో తయారు చేయబడి అందరు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి వర్గల్ మండలం నుండి రాజ నరేందర్ రెడ్డి, ప్రశాంత్, జైపాల్ రెడ్డి, న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మేళాలో



ప్రదర్శించిన టీఎల్ఎంలలో ఉత్తమంగా ఉన్న పదింటిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో జరిగే టీఎల్ఎం మేళాలో రాయపోల్ మండలం నుండి ఈ పది టీఎల్ఎంలు పాల్గొంటాయని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ పాఠశాల బేగంపేట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.


# రైతులకు న్యాయం చేయాలని బీజేపీ డిమాండ్

జిన్నారం లో ర్యాలీ, ధర్నా

ఆర్ఐకి వినతిపత్రం అందజేత

పటాన్ చెరు/ప్రజాజ్యోతి

జిన్నారం గ్రామ పరిధిలోని రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ, మహా ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ఐ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిన్నారం సర్వే నంబర్ 01, జంగంపేట్ 376లోని భూముల సమస్యపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ హయంలో 180 ఎకరాలు తీసుకున్నా నాలుగేళ్ల గడిచినా రైతులను పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు భూములు తిరిగి ఇస్తారా లేక 600 గజాల హెచ్ఎండి లేఅవుట్ ఇస్తారా అనే విషయంలో స్పష్టత ఇవ్వడం లేదు" అని వారు వాపోయారు "భూములు



కోల్పోయిన రైతులకు తక్షణమే న్యాయం చెయ్యాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ పార్టీ తరపున రైతులకు అండగా ఉంటామని అవసరమైతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, దేశ్ పాండే, ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి, సుధాకర్, వీరేష్, అశోక్, యాదయ్య, సీతరాజు, యాదగిరి, దుర్గేష్, మల్లేష్, ప్రవీణ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా బాబా రాందేవ్ అవతార్ వాలే జయంతి వేడుకలు.

సిద్దిపేట మార్వాడి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**సిద్దిపేట ఆగస్ట్23(ప్రజాజ్యోతి):-**సకల మానవాళికి జీవన విధానం బోధిస్తూ మనుషుల మధ్య సోదర భావాన్ని బాబా రాందేవ్ అవతార్ వాలే పెంపొందించారని బాబా రాందేవ్ సేవా సమితి నాయకులు తెలిపారు. బాబా రాందేవ్ అవతార్ వాలే 674 వ జయంతిని సిద్దిపేట మార్వాడి సేవాసమితి నాయకులు ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని రాందేవ్ బాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడడంలో రాందేవ్ బాబా ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన బోధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఆయన చూపిన మార్గంలో నడుస్తామని తెలిపారు. బాబా రాందేవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మార్వాడి సేవ సమితి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. బాబా రాందేవ్ అవతార్ వాలే ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో మంచాల,భికారం,లలిత్,పునారం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఎరువుల కొరత తీర్చాలంటు వినాయకునికి వినతిపత్రం

మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 25:** ఎరువుల కొరత తీరాలని వినాయకుడి ప్రతిమకు మెదక్ మాజీ ఎమ్మెల్యే ఏం. పద్మ దేవేందర్ రెడ్డి. వినతి పత్రం సమర్పించారు. హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరత తీరాలని కోరుకుంటూ వినాయకుడి ప్రతిమకు వినతిపత్రం వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత తీర్చడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలకు నాయకులకు బుద్ధి రావాలని విఘ్నేశ్వరుడికి విజ్ఞప్తి చేశారు. వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, అంజాగౌడ్, కిష్టయ్య, మేకలసాయిలు, రామచంద్రారెడ్డి, సతీష్ రావు, జీవన్ రావు, గంగ. నరేందర్, రంజా, శ్రీనివాస్, సత్యం గౌడ్, లక్ష్మీనారాయణ, లింగారెడ్డి, కిషోర్, మోహన్ నాయక్, హనుమంత్ రెడ్డి, స్వామి నాయక్, రంజిత్ నాయక్, తదితరులు ఉన్నారు.

# 161 జాతీయ రహదారి పై అండర్‌పాస్‌ల,

**ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం ఎన్ఎచ్ఏ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన మంత్రి దామోదర్**

**నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, అవసరమైన చోట**

**అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలని పలుమార్లు నేషనల్ హైవే అథారిటీకి విజ్ఞప్తి చేసిన మంత్రి..**

**ఈ నేపథ్యంలో అండర్‌పాసుల, ఫ్లైఓవర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎన్‌హెచ్ఏఐ..**




**అందోలు, ఆగస్టు 25, (ప్రజా జ్యోతి):**జాతీయ రహదారి 161 పై తరచూ ప్రమాదాలు జరుగుచున్న ప్రాంతాల్లో ఫ్లై ఓవర్లు నిర్మించాలనే ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రయత్నాలు ఫలించాయి. గత కొన్ని రోజులుగా ఎన్ హెచ్ అధికారులతో మాట్లాడుతూ జాతీయ రహదారి 161 పై తరచూ ప్రమాదాలు జరుగుతున్న స్పాట్లను గుర్తించి, అవసరమైన చోట్ల ఫ్లై ఓవర్లు అండర్ ఫాస్ లు నిర్మించాలని పలుమార్లు నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు ఎక్కడెక్కడ నిర్మించాలో నిర్ణయించడానికి పరిశీలన కోసం ఎన్‌హెచ్ఏఐ మేనేజర్ (టెక్నికల్) బోడ దేవిలాల్, ఎన్‌హెచ్ఏఐ మేనేజర్, మహేశ్, సైట్ ఇంజనీర్ కిరణ్, ఇతర ఉన్నతాధికారులు సోమవారం అందోల్‌కు వచ్చారు. యాక్సిడెంట్లు జరుగుతున్న శివ్వంపేట, తాడ్‌దాన్‌పల్లి, అల్మాయ్‌పేట్ చౌరస్తా, బొడ్మట్‌పల్లి వద్ద యాక్సిడెంట్ స్పాట్లను అధికారులకు మంత్రి స్వయంగా చూపించి, ఆయా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్ల నిర్మాణ ఆవశ్యకతను అధికారులకు మంత్రి వివరించారు. ఎన్‌హెచ్ అధికారులను కూర్చోబెట్టుకుని, తానే స్వయంగా కారు నడుపుతూ అధికారులకు మంత్రి సూచనలు చేసారు. జోగిపేట డాకూరు పరిసర గ్రామాలకు ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించిన మంత్రి జోగిపేట్, డాకూర్ గ్రామాల వైపు నుంచి వచ్చే వాహనాలు నేషనల్ హైవే ఎక్కాలన్నా, నేషనల్ హైవే నుంచి ఈ గ్రామాల వైపు వెళ్లడానికి ప్రస్తుతం సర్వీస్ రోడ్డుపైనే సుమారు 6కిలో మీటర్ల వరకూ ప్రయాణించాల్సి వస్తోంది. ఇతర గ్రామాల నుంచి జోగిపేట పట్టణానికి వచ్చే ప్రజలు హైవే పైకి ఎక్కి ఆస్కారం లేకుండా పోయింది సర్వీస్ రోడ్డుపైనే ప్రయాణం చేయాల్సి వస్తుంది. పొరపాటున హైవే ఎక్కితే దాదాపు 10 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుంది. మధ్యలో యూటర్న్‌లు కూడా లేవు. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎన్‌హెచ్ అధికారులకు మంత్రి వివరించారు. అక్కడున్న పరిస్థితులను అధికారులకు చూపించి, డాకూరు, జోగిపేట ఇతర గ్రామాల నుంచి వచ్చి, పోయే వాహనాలకు నేషనల్ హైవే మీదకు ఎక్కడానికి, దిగడానికి 500 మీటర్ల దూరంలోనే యాక్సెస్ ఇవ్వాలని మంత్రి సూచించారు. దీనికి ఎన్‌హెచ్ అధికారులు సానుకూలంగా స్పందించారు.

# సెప్టెంబర్ నెలలో మండల స్థాయి ఎస్ జి ఫ్ క్రీడలు




**పటాన్ చెర్/ప్రజాజ్యోతి** మండలంలోని విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి, వారిలో పోటీతత్వం పెంపొందించడానికి సెప్టెంబర్ నెల 2, 3, 4 తేదీల్లో మండల స్థాయి ఎస్ జి ఫ్ క్రీడలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మండల విద్యాధికారి కుమారస్వామి తెలిపారు సోమవారం రోజు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీడీల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ కుమారస్వామి మాట్లాడుతూ ఎస్ జి ఫ్ క్రీడలు విద్యార్థుల శారీరక-మానసిక వికాసానికి దోహదం చేస్తాయి. క్రీడాస్ఫూర్తి, జట్టు మనస్తత్వం, ఆరోగ్యకరమైన పోటీతత్వం పెంపొందించడానికి ఇవి ముఖ్యమైన వేదికలు అని ప్రతి పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపాలని తెలిపారు ఈ సమావేశంలో పవన్ రాజ్, రవీందర్ రెడ్డి, రమేష్, పీజీ హెడ్‌మాస్టర్ అనిల్, పిఆర్టియు అధ్యక్షుడు కేశవరావు, యూటీఎఫ్ జనరల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.లరి

# భైకును ఢీకొన్న కారు ఒకరు మృతి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 25** బైకును కారు ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహన దారుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి సమీపన సోమవారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హవేలీ ఘన్పూర్ గ్రామానికి చెందిన గుండ నరేష్ 27 హైదరాబాదులోని ఇండియా కంపెనీలో సూపర్వైజర్ గా పని చేస్తుంటాడు రోజు మాదిరిగా డ్యూటీ చేసుకొని హైదరాబాద్ నుండి హవేలీ ఘన్పూర్ వస్తుండగా కౌడిపల్లి గ్రామ శివారులో గల ఎల్లమ్మ గుడి సమీపాన నర్సాపూర్ నుండి మెదక్ వైపు వెళ్తున్న మారుతి కారు గుండ నరేష్ నడుపుతున్న వాహనాన్ని వెనక నుండి ఢీ కొట్టింది ఈ సంఘటనలో నరేష్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు నరేష్ కు గత మూడు నెలల క్రితమే వివాహం అయ్యింది మృతుని భార్య గుండ ప్రవళిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 25** చిన్నకోడూరు మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మిక సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ మరియు ఓ పి రిజిస్టర్ చెక్ చేశారు. లీవ్ లెటర్ లు చెక్ చేస్తూ సెలవు మంజూరు గూర్చి డి ఎం అండ్ ఎచ్ ఓ తో ఫోన్ లో అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నివసిస్తున్న సెకండ్ ఏఎన్ఎం కనకలక్ష్మి, అటెండర్ విధులు నిర్వర్తిస్తున్నారు రాత్రి సమయం లో వచ్చే రోగులకు ఓపికతో వైద్యం చెయ్యాలని సూచించారు. డ్యూటీ షింప్టింగ్ రిజిస్టర్ తప్పనిసరి పెట్టుకోవాలనీ రోస్టర్ రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటైన్ చెయ్యాలి. ఆసుపత్రికి వచ్చిన రోగులకు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని పిల్లలకు రోజు కాచి చలార్చిన నీటిని తాగించాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

## గీతంలో మెగా రక్తదాన శిబిరం

**-బ్రహ్మకుమారీస్ రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ**

**-160 మంది విద్యార్థులు రక్తదానం**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** బ్రహ్మకుమారీల మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రాజయోగిని దాది ప్రకాశమణిజీ 18వ పుణ్యతిథిని సార్వత్రిక సోదర దినోత్సవంగా (యూనివర్సల్ బ్రదర్‌హుడ్ డే) దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా భారతదేశం, నేపాల్‌లలో లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాలని బ్రహ్మకుమారీస్ లక్ష్యంగా పెట్టుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు చందానగర్ బ్రహ్మకుమారీస్ శాఖ, సోషల్ సర్వీస్ వింగ్ (ఆర్ఈఆర్ఎఫ్), భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయి. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ శిబిరాన్ని ప్రారంభించారు. "రక్తదానం ప్రాణదానంతో సమానం. ఇది సమాజహితం కోసం చేసే నిస్వార్థ చర్య" అని తెలిపారు ఈ శిబిరంలో గీతం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, దాదాపు 160 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. దాతలకు బ్రహ్మకుమారీస్ ప్రశంసా పత్రాలు, రిఫ్రెష్‌మెంట్ అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్స్, రెడ్ క్రాస్ వైద్యులు చురుకుగా వ్యవహరించారు. వైద్యులు మాట్లాడుతూ "ఒక యూనిట్ రక్తం ముగ్గురి నుంచి నలుగురి ప్రాణాలను కాపాడుతుంది. రక్తదానం తర్వాత శరీరం కొత్త రక్తాన్ని ఉత్పత్తి చేసి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది గుండెజబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ, ఇనుము స్థాయిలను నియంత్రించడంలోనూ ఉపయోగపడుతుంది" అన్నారు.

# ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

వివిధ సమస్యలపై ప్రజల నుండి 96 దరఖాస్తులు స్వీకరణ

కారుణ్య నియామకాల ప్రక్రియ వేగం పుంజుకోవాలి

అంగన్వాడి సెంటర్లలో మౌలిక వసతులు కల్పన వేగం పెంచాలి

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం

అన్ని సంక్షేమ వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్, అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందాలి.

కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, అనంతరం అధికారులతో సమీక్షలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి




**మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 25 :** ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, కారుణ్య నియామకాల ప్రక్రియ వేగం పుంజుకోవాలని, అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (96) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. కారుణ్య నియామకాల విషయంలో అవసరమైన చెక్లిస్ట్ తయారు చేసుకుని రూల్స్ పాటిస్తూ కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు అన్ని సంక్షేమ పాఠశాలలు వసతిగృహాలు రెసిడెన్షియల్ అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు రుచి సూచితో కలిగిన పరిశుభ్రమైన ఆహారం అందించాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా అంగన్వాడీ సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పన ప్రక్రియ పురోగతి సాధించాలన్నారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 41 నూతన అంగన్వాడి భవన సముదాయాల నిర్మాణ ప్రక్రియ త్వరితగతిన ప్రారంభించేలా చూడాలన్నారు. మిషన్ వాత్సల్య కింద నిర్మాణం చేపట్టిన బాలల సదనం త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉన్న నిధులనుసద్వినియోగపరుస్తూ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.జిల్లా అభివృద్ధి సంక్షేమలో అధికారులు భాగస్వా ములై పని చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ని కక్షి దారులందరూ సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, శ్రీమతి జి. నీలిమ



**మెదక్ (ప్రజాజ్యోతి) 25 ఆగస్టు:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి సంయుక్త ఆదేశాల మేరకు మెదక్ జిల్లా కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మెదక్ శ్రీమతి జి. నీలిమ సూచనల మేరకు జిల్లా సెక్రటరీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ శ్రీమతి ఆర్.ఎం. సుభవల్లి మట్లాడుతు మెదక్ జిల్లా కోర్టులో వచ్చేనెల సెప్టెంబర్ 13 న శనివారం మెదక్ జిల్లా లోని అన్ని కోర్ట్ లలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఇట్టి జాతీయ లోక్ అదాలత్ ని కక్షి దారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడ దగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు ఇతర రాజీకి వీలున్న కేసులు పరిష్కరించుకో వచ్చునన్నారు.కక్షిదారులకు ఆర్థిక స్తోమత లేని వారికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఉచితంగా న్యాయవాదిని తమ కేసులను పరిష్కరించుకోవడానికి ఇవ్వడం జరుగుతున్నదని, ఎస్సీ, ఎస్టీ కులాల వారికి, మహిళలకు , పిల్లలకు,మెంటల్లీ రిటైర్డ్ పర్సన్ కు, ఫిజికల్లీ డిజేబుల్ పర్సన్స్ కు, కర్మాగారంలో పనిచేస్తున్న వర్కర్లకు నేరము మోపబడిన ఖైదీలకు, మూడు లక్షల ఆదాయము లోపల ఉన్న పేదవారికి ఉచితంగా న్యాయవాదిని నియమించడం జరుగుతుందన్నారు.మరియు పెండింగ్లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్ లో రాజీపడి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుంద న్నారు.లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చునని, ఇరు వర్గాలు గెలిచినట్టేనన్నారు. ఈ లోక్ అదాలత్ ల ద్వారా సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందని, లోక్ అదాలత్ తీర్పు తో ఇరు పక్షాలు రాజీపడతారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో కక్షి దారులంద రూ ఎక్కువ మొత్తంలో తమ కేసులను పరిష్కరించుకోగలరని, ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. రాజీ మార్గమే రాజమార్గమన్నారు.

## పట్టణంలో నిర్మించిన ఎంక్వైరీ పేరుతో ఆపిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల తాళాలు వెంటనే ఇవ్వాలి

కలెక్టర్ కి సిపిఎం ఆధ్వర్యంలో వినతి

సమస్యను త్వరలో పరిష్కారం చేస్తామన్న కలెక్టర్



**జహీరాబాద్,ఆగష్టు 25(ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణములో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ సందర్భంగా ఎంక్వైరీ పేరుతో ఆపిన 134 ఇళ్లను కూడా వెంటనే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఈ సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ ఆగస్టు 14న ఇళ్ళ తాళాలు ఇచ్చిన సందర్భంగా వారం రోజుల్లో 134 మందికి కూడా ఇస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రకటన చేసారు. అయినా ఇప్పటి వరకు ఇవ్వక పోవడం సరైనది కాదని అన్నారు. వెంటనే ఇవ్వకపోతే ఆందోళనను ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, నాయకులు కిరణ్, నరేష్, లబ్ధిదారులు ఉన్నారు. వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా కలెక్టర్ త్వరలో పరిష్కారం చేస్తామని అన్నారు.

## పటాన్ చెరు నిర్మాణ రంగనికి అనువైన ప్రాంతం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న పటాన్ చెరు నియోజకవర్గం రియల్ ఎస్టేట్ రంగానికి స్వర్గ ధామంగా మారిందని.. పేద, మధ్యతరగతి నుండి సంపన్న వర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో జేసీ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 4.7 ఎకరాల్లో నూతనంగా చేపట్టనున్న లావెండర్ స్కై హై రైజ్ అపార్ట్ మెంట్ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాలుష్యానికి చిరునామాగా ఉండే పటాన్ చెరు నేడు రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా నిలుస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, సౌకర్యవంతంగా జీవించేలా నియోజకవర్గంలో పరిస్థితులు కల్పించామని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు. నియోజకవర్గంలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పాటవుతున్న ప్రాజెక్టులకు ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ప్రాజెక్టులు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎంపిటిసి నీనా చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాశి రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, సంస్థ ఎండి గోపీచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# కర్షకులకు కరెంట్ కష్టాలు

**అన్నం పెట్టే అన్నదాత కు తప్పని తిప్పలు**



**రేగోడు ప్రజా జ్యోతి (ఆగస్టు25) :** ఈరోజు రేగోడ్ మండల రైతులు కరెంట్ కోతలతో సబ్ స్టేషన్ వద్ద అన్నదాతలు ఆందోళన దిగారు ,రేగోడు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో విద్యుత్ అధికారులు ఎందుకు కరెంటు తీసేస్తున్నారని కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి అని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడానికి ఎన్నో రకాలుగా పాట్లు పడుతున్నామని, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ సరైన సమయంలో కరెంట్ సరఫరా చేయడం లేదు నిరంతరాయంగా ఇస్తే పంటలు బాగా పండుతాయి అని లేకుంటే పంటలు ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది వేళాపాళా లేని విద్యుత్ సరఫరాతో రైతులు పొలాల వద్ద పడి కాపులు కాస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అప్పట్లో 18 గంటల కరెంటు అని చెప్పి ఇప్పుడు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది , రాత్రి రెండు గంటల సమయంలో కరెంటు ఇస్తే మేము ఆ రాత్రి వేళలో పంట పొలాల కాడికి వెళ్లడానికిఇబ్బందికరంగా ఉందని మరియు వర్షాకాలం రాత్రి వేళలో కరెంటు ఇస్తే పాములు తేలు కుట్టి ప్రాణాపాయం కలుగుతుందని చెబుతున్నారు, రాత్రి వేళల్లో, పగటిపూట కరెంటు ఇవ్వాలని రైతులు ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు కరెంట్ సమస్యను పరిష్కరించి సరైన టైం కి కరెంటు ఇవ్వాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే రేగోడు ఎస్సై జానయ్య వెంటనే సబ్ స్టేషన్ వద్దకు వచ్చి రైతుల యొక్క వివరాలు తెలుసుకొని విద్యుత్ అధికారి ఏఈ కి ఫోన్ చేయడం జరిగింది అధికారితో వెల్లడించి సమస్య వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చౌదరిపల్లి రైతులు కొత్వాన్పల్లి మర్పల్లి రేగోడు ఆయా గ్రామాల అన్నదాతలు పాల్గొనడం జరిగింది

# రైతు సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం.

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ**




**కల్హే ర్. 25. ఆగస్టుట ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో వర్షాకాలంలో కురిసిన అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పత్రీ రామకృష్ణ అన్నారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలో మొన్న కురిసిన వర్షానికి చాలా పొలాలు నీటమునిగి నష్టపోయినా పంటలపై ఇప్పటివరకు ఎక్కడ కూడా సర్వే చేయడం లేదని సుమారు 300ఎకరాల నష్టం జరిగిందని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి ఏ. ఓ. కి నారాయణఖేడ్ మండల అధ్యక్షులు దశరథ్ కురుమ తో కలసి వినతి పత్రాన్ని ఇచ్చారు. అలాగే నేమ్లెమేట్ నుండి పోతనపల్లి పోయే దారిన ఉన్న బ్రిడ్జ్ పాడైపోయిందని దానికి మరమ్మతులు చేపించాలని అలాగే కాంజీపూర్ బ్రిడ్జ్ పనులు వేగవంతం చేయాలనీ అలాగే నారాయణఖేడ్ నుండి జూకల్ చందాపూర్ సత్యగామ అనంతసాగర్ మీదుగా బంద్రంపల్లి వరకు రోడ్డు వేయాలని జాతీయ రహదారి మాసాన్ పల్లి. కల్హే ర్. నుండి సిర్గాపూర్ మీదుగా నారాయణఖేడ్ వరకు డబుల్ రోడ్డు వేయాలని అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రం బోరంచ పోచమ్మ మందిరానికి రుద్రారం మీదుగా రోడ్డు వేగవంతం చేయాలన్నారు. అలాగే నియోజకవర్గంలోని పలు సమస్యలపై వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి అరుణ్ రాజ్, మండల అధ్యక్షులు దశరథ్,రాజగౌడ్, అనిల్ రెడ్డి, శంకర్ రావు, రాజశేఖర్ మరియు జిల్లా మండల బాధ్యులు పట్నం మాణిక్ సాగుణాకర్ సాయందర్ జ్ఞానేశ్వర్ అశోక్ గౌడ్ కానికేందర్ అరవింద్, సాయి, నవీన్, దశరథ్, నాందేవ్, అంజన్న, కిష్టన్నా తదితరులు పాల్గొన్నారు

# రేగోడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి ప్రసన్న కుమార్



**రేగోడ్ ప్రజా జ్యోతి(ఆగస్టు 25):** రేగోడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా డిఎస్పి సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు పోలీసుల పనితీరు బాగుందని చెప్పారు పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుల దారుల పట్ల మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు విని పరిష్కరించేలా చూడాలని పెండింగ్లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని డీఎస్పీ చెప్పారు తనిఖీల్లో అల్లాదుర్గం సీఐ రేణుక రేగోడు ఎస్సై పోచయ్య పోలీసు సిబ్బంది ఉన్నారు

## మండల విరామ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పుండరీకంగౌడ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 25.** కౌడిపల్లి మండల విరామ ఉద్యోగుల సంగం అధ్యక్షుడిగా కౌడిపల్లి గ్రామానికి చెందిన పుండరీకం గౌడ్ ఎంపికయ్యారు సోమవారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎన్నికల సంఘం అధికారి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ నిర్వహించారు మండల అధ్యక్షులుగా పుండరీకంగౌడ్ సెక్రటరీగా పోచయ్య ఉపాధ్యక్షులుగా విట్టల్ రత్నమ్మ సభ్యులుగా మెట్టు రాములు పురుషోత్తం వెంకటయ్య అరుణ లత గోపాల్ రెడ్డి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కార్యక్రమంలో పరిశీలకులు శ్యాంసుందర్ జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర తదితరులున్నారు

## రేగోడు లో పిచికారి మందులు కొంటేనే యూరియ

**అన్నదాతకు తప్పని తిప్పలు13 షాపులు ఉన్న యూరియా కరువు**




**రేగోడు ప్రజాజ్యోతి (25 ఆగష్టు):** మండలంలో రైతులకు యూరియా కరువైంది రైతులు పొలాలు నాట్లు వేసి నెల కావస్తున్న యూరియా అందుబాటులో లేకపోవడం విడ్డూరం? అంతేకాకుండా రేగోడు మండలంలోని సొసైటీ కాకుండా 13 షాపులు నడుస్తున్న యూరియా అందుబాటులో లేకపోవడం రేగోడు గ్రోమోర్ షాపులో యూరియా ఉన్న ఒక్క ఆధార్ కార్డుకి రెండు సంచులు మాత్రమే క అంతేకాకుండా మా దగ్గర మిగతా (డిఏపి (స్ప్రే) మందులు కొంటేనే యూరియా ఇస్తాము అనడం విశేషం ఎందుకంటే యూరియా వ్యాపారం చేస్తే తక్కువ లాభాలు ఉంటాయి కాబట్టి యూరియా తేవడం లేదని రైతులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని షాపులకు సూచించాలని రైతులు కోరుతున్నారు.

## సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్ లో ఆధార్ కేంద్రం ప్రారంభం



**సిర్గాపూర్ ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని పాఠశాలలో ఆధార్ సబ్ సెంటర్ ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ...న్యూ ఆధార్ ఎన్రోల్మెంట్ మరియు ఫోన్ నెంబర్ లింక్, పేర్లను మార్పు చేర్పులు(కారేప్షన్) కోసం నూతన ఆధార్ కార్డు, ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పాఠశాలల్లో విద్యార్థుల పేర్లను మార్పు చేర్పుల కొరకు ఈ ఆధార్ కేంద్రాలను నమోదు చెయ్యడం జరిగిందన్నారు. దీనిని అందరు తమ తమ పిల్లల ఆధార్ కార్డుల కొరకు సిర్గాపూర్ ఆధార్ సబ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ సెంటర్ నిర్వాహకులు గోపాల్ కు సంప్రదించలసిందిగా కోరారు.

# మకుటం లేని మహారాజు.

నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు కీర్తిశేషులు పి కృష్ణారెడ్డి అందించిన సేవలను మరువలేరు.

స్వర్గీయ మాజీ శాసనసభ్యులు పి. కృష్ణారెడ్డి వర్ధంతి సభలో నివాళు లర్పించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్.




**కల్హేర్ / నారాయణఖేడ్, ఆగస్టు 25 . ప్రజా జ్యోతి.** నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు ఆయన సేవలు మరువలేరని, ప్రతి ఒక్కరం ఆయన అడుగుజాడలో నడవాలని అన్నారు. సోమవారం నారాయణఖేడ్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో,మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కిష్టారెడ్డి గారి 10.వ.వర్ధంతి సభను కుమారులు,నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్. పి. సంజీవ్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.స్వర్గీయ పి.కృష్ణారెడ్డి వర్ధంతి సభలో నివాళు లర్పించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ కిష్టారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి అమూల్యమైన సేవలు అందించారని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి కృషి చేస్తునమన్నారు. కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు, జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్, పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కల్హేర్. సిర్గాపూర్. మనూర్ నాయాలకల్. కంగ్టి. శంకరంపేట్ నిజాంపేట్. మండలాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిమానులు లు ప్రజా శ్రేయోభిలాషులు అభిమానులు మరియు స్థానిక ప్రజలు స్వర్గీయ కీర్తిశేషులు పి కృష్ణారెడ్డి వర్ధంతి సభలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు కలిసికట్టుగా ఆయన చూపిన మార్గంలో అవలంబించాలని ప్రతిజ్ఞ చేశారు .

# ఘనంగా బిజెపి సీనియర్ నాయకుని జన్మదిన వేడుకలు

**– బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ను తన నివాసంలో కలిసి ఆశీర్వాదం పొందిన పురం మహేష్ ముదిరాజ్**




**మనోహరాబాద్, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి )** బిజెపి రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నివాసంలో కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చంద్రరావు మాట్లాడుతూ పురం మహేష్ ముదిరాజ్ బిజెపి పార్టీలో కీలకంగా పని చేస్తూ ఉన్నత పదవులు పొందాలని ఆయన దీవించారు. అనంతరం కళ్ళకల్, బంగారమ్మ ఆలయంలో పురం మహేష్ ముదిరాజ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. పార్టీలకు అతీతంగా గ్రామం బాగుండాలి రైతుల సుభిక్షంగా ఉండాలని బంగారమ్మ ఆలయంలో అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు మహేష్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బిజెపి సీనియర్ నాయకులైన మహేష్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సత్యాగ్రహ దీక్షకు జిల్లా కేంద్రం నుండి భారీగా తరలి వెళ్లిన బీసీ సంఘం నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు

బిసిసంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్



**సంగారెడ్డి, ఆగస్టు 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటమాగదని బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుగౌడ్ అన్నారు. బీసీ జాతీయ సంక్షేమ సంఘం కమిటీ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు శ్రీ ఆర్ కృష్ణయ్య సోమవారం ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన సత్యాగ్రహానికి జిల్లా కేంద్రం సంగారెడ్డి నుండి భారీగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు తరలి వెళ్లారు . ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం మాట ఇచ్చిన బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీలందరూ ఏకమై ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు . ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయమంటున్నామని కానీ బీసీలకు 42 శాతం అన్న దాంట్లో అందులో మైనార్టీలకు కూడా స్థానం ఉండడం ఎంతవరకు సమంజసమైన ఆవేదన వ్యక్తం చేశారు. దీని ద్వారా నిజమైన బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు . కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని నేను డిమాండ్ చేశారు . లేనిపక్షంలో తమ పోరాటానికి సిద్ధమని ఆయన హెచ్చరించారు . ఇందిరా పార్క్ వద్ద ఆర్ కృష్ణయ్య నిర్వహిస్తున్న సత్యాగ్రహానికి రాష్ట్ర జిల్లా నాయకులు హాజరై మద్దతు తెలిపారు . సత్యాగ్రహానికి తరలి వెళ్లిన వారిలో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ మరియు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గోకుల్ కృష్ణ జిల్లా నాయకులు వెంకటేశం కార్యదర్శి సుధాకర్ గౌడ్ రవి మహిళా నాయకురాలు మంగ గౌడ్ గౌరీశ్వర్ పాండురంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు ప్రాజెక్ట్ కుడి-ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల

**అధికారులతో కలిసి రైతుల పంటలకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి**



**సిర్గాపూర్ ఆగస్టు 25(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) ప్రాజెక్ట్ లోని కుడి-ఎడమ కాలువ గత ఆరు ఏడు సంవత్సరాలుగా మట్టితో కురుకుపోయి నీరు చివరి ఆయకట్టవరకూ వెళ్లకుండా మధ్యలో గండ్లు ఏర్పడి నీరు వృధా అవుతుందని ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి ముందు చూపుతో పూడికను జెసిబి, డాక్టర్ల సహాయంతో తొలగించి పూడిక తియ్యడం ఐనందుకు సోమవారం నల్లవాగు ప్రాజెక్టులో నుండి నీటిని కుడి-ఎడమ కాలువలకు అధికారులతో కలిసి నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ప్రాజెక్టు యొక్క కుడి-ఎడమ కాలువలు పూర్తిగా మట్టితో నిండి గండ్లు ఏర్పడి నీరు ప్రవహించకుండా ఎక్కడికక్కడ గళ్ళు ఏర్పడడంతో కాలువలను పట్టించుకోక పోవడంతో నీరు వృధా అయితుందని వెంటనే అధికారులతో మాట్లాడి పూడిక తీయ్యడం వలన కొంచెం రైతులకు నీటిని విడుదల చెయ్యడం ఆలస్యమైందని, పూడిక తీయ్యడం పూరతైన సందర్భంగా నీటి ప్రవాహం చివరి ఆయకట్టు వరకు నీరును అందించడానికి సులభమైందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కద్పల్ యాదవ్ రెడ్డి, మోహన్ రెడ్డి, జిత్తు రెడ్డి, మల్గొడ్డి తుకారం, జైరాజ్, కృష్ణ, బందారి సాయిలు, శ్రీనివాస్ పాటిల్ మాజీ సర్పంచ్, గుండు మోహన్, జమీల్, పురుషోత్తం, నరేందర్, రాజా గౌడ్, శ్యాంప్రసాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు, మహేశ్వర్ పాటిల్, వీరచారి, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, స తోష్, సురేష్, నరసింహారెడ్డి, ఎం.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 35 ఫిర్యాదులు



**సంగారెడ్డి , ఆగస్టు 25 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య , అధికారులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,డి ఆర్ ఓ పద్మజ రాణి , లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి

కలెక్టర్ కు సిపిఎం ప్రతినిధి బృందం వినతి

**సంగారెడ్డి , ఆగస్టు 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**-జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటి నుండి సిపిఎం గ్రామబాట కార్యక్రమంలో వచ్చిన సమస్యలను నేడు జిల్లా కలెక్టర్కు సిపిఎం ప్రతినిధి బృందంగా వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు, కార్మికులు , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటి నుండి సిపిఎం గ్రామబాట కార్యక్రమంలో అనేక సమస్యలు ప్రజలు తమ పార్టీ దృష్టికి తెచ్చారన్నారు. రోడ్లు, డ్రైనేజీ, భూ సమస్యలు, బ్రిడ్జిలు, రైతుల పంట పొలాల్లోకి నీరు చేరడం, ఇల్లు కూలడం వంటి అంశాలు ప్రధానంగా వచ్చాయన్నారు. మున్సిపాలిటీలో సైతం అంతర్గత రోడ్లు సరిగా లేక ఈటీవీలో కురిసిన వర్షాలకు మీరంతా రోడ్లపైనే నిలిచిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ప్రయాణించాలంటే రోడ్లు సరిగా లేక నరకయాతన పడుతున్నారన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో వాగు దాటడం లాంటి ఘటనలు నేటికీ ఉన్నాయన్నారు. పారిశుధ్య నిర్వహణ గ్రామాలలో సరిగా లేకపోవడం వల్ల ప్రజలు



రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. హరోలైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం అనేక ఏండ్లుగా పోరాటం చేస్తుందన్నారు. పాలకులు మారిన పేదల బ్రతుకులు మారలేదన్నారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ మైపాల్, పి కృష్ణ, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం 100 పూర్తి చేయాలి

-ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం

-స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణ

-అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**సంగారెడ్డి , ఆగస్టు 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**= జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాంక్ ఏర్పాటు చేసి, ఆన్లైన్లో నమోదు తప్పనిసరి చేయాలని సూచించారు. ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హోమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నాటిన ప్రతి మొక్క వృథా కాకూడదని, ప్రతి మొక్కను సంరక్షించడానికి బాధ్యత వహించాలని .వనమహోత్సవకార్యక్రమాన్ని నూరు శాతం పూర్తి చేయాలనిఅన్నారు . ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హోమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రెండు వారాల్లో పట్టణాలు, గ్రామాల్లో శానిటేషన్ వ్యవస్థ అదుపులోకి తీసుకురావాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు కలిసి వసతి గృహాలను జాయింట్గా పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలి , విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో మౌలిక అవసరాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వసతి గృహాలు, పాఠశాలలు, కాలనీల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. సుపత్రులలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద




సంస్థలు కలిసి ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి , వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహించారు .జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పిలుపునిచ్చారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని, పూజించుకోవాలని సూచించారు . ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాలను ప్రోత్సహించాలని కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు .మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోయి నీరు, నేల స్వచ్ఛతను కాపాడతాయని ,అందువల్లన ప్రతి కుటుంబం ఎకో ఫ్రెండ్లీ గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి అని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టి పర్యావరణ రక్షణకు తోడ్పాటును అందించిన స్వచ్ఛంద సంస్థల కు సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్, ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

... జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**సంగారెడ్డి , ఆగస్టు 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**- సోమవారం సంగారెడ్డి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా (బాలుర) సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, వంటశాల, వంట సామగ్రి పరిశుభ్రతను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థుల హాజరు, చదువు పురోగతి, అధ్యాపకుల హాజరు రిజిస్టర్లు, వసతి గృహ పరిసరాలు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వసతి గృహాలలో విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించిందని , నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వసతి గృహాలలో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ తదితర సదుపాయాలు పరిశీలించారు . ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనరాజ్ ,ఉపాధ్యాయులు ,సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

## కమిషన్ కోసం డీలర్ల వినతి



కొల్చారం (ప్రజాజ్యోతి ) ఆగస్టు 25 : గత ఐదు నెలలనుండి రావాల్సిన పెండింగ్ కమిషన్ ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారికి మండల రేషన్ డీలర్లు వినతి పత్రం సమర్పించారు. ఏప్రిల్ నెల నుండి రావాల్సిన కమిషన్ ను ప్రభుత్వం చెల్లించి డీలర్లను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నిజాంపురం ప్రభాకర్,సిద్దిరాములు స్వామి, ఏగొండ, దుర్గయ్య, రామచంద్ర రెడ్డి, లక్ష్మి నారాయణ, పాపగౌడ్, నగేష్ శంఖర్, జగదీశ్, తదితరులు ఉన్నారు.

# దానంపల్లిలో పడకేసిన పారిశుధ్యం

-నెల రోజులుగా గ్రామంలో జరగని చెత్త సేకరణకు

-డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం, ఎక్కడికక్కడ నిండుకున్న మొరీలు

-మురుకు కూపపు కంపులో పల్లె వాసులు, పత్తాలేని పంచాయతీ కార్యదర్శి

-తరుచూ వ్యాధులు బారిన పడుతున్న గ్రామస్తులు

-ఆమ్లెట్ గ్రామం కావడంతో ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆవేదన



**ఆందోలు, ఆగస్టు25, (ప్రజా జ్యోతి):** దేశ ప్రగతికి పల్లెలు పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం ప్రగతి సాధిస్తుంది. అవి ఆరోగ్యంగా ఉంటేనే దేశం సౌభాగ్యంగా ఉంటుంది అనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యం నిర్వహణపై పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. కానీ అందుకు భిన్నంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరికొందరు అధికారులు విధుల నిర్వహణలో ప్రదర్శిస్తున్న అలసత్వం కారణంగా పల్లెలు మురికి కూపాలుగా మారుతున్నాయి. అందోల్ మండలంలోని అన్నాసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ గ్రామం దానం పల్లి లో అధికారుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్యపు పనులు పడకేసాయి. దాదాపు నెల రోజులుగా గ్రామంలో ప్రతినిత్యం జరగాల్సిన చెత్త సేకరణ జరగడం లేదు. దాంతో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధపు వాసనతో గ్రామం అంతా మురికి కూపంగా మారింది. మోరీలలో చెత్తాచెదారం పేరుకుపోయి నిండుకుండలను తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీలలోని మురికి నీరు ఇల్లలోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అనారోగ్యకర వాతావరణం గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోవడం, మురుగు నీరు నిలవడం వల్ల గ్రామాల్లో దుర్వాసన వ్యాపిస్తుంది. పారిశుధ్యం క్షీణించడం వల్ల సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అదికారుల నిర్లక్ష్యంతో అవస్తలు పడుతున్నాం.. చర్యలు తీసుకోండి గ్రామ సమస్యల పట్ల అందోల్ మండల బిజెపి ఎస్సి మోర్చా అధ్యక్షులు బనుకుల శంకర్ ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ.. మా దానంపల్లి గ్రామం అన్నా సాగర్ గ్రామ పంచాయతీకి ఆమ్లెట్ గ్రామం కావడంతో పంచాయితీ కార్యదర్శి కానీ, స్పెషల్ ఆఫీసర్ కానీ మా దానంపల్లి గ్రామనికి రావడం లేదు. గ్రామ సమస్యలపై పలు మార్లు వినతులు చేస్తున్నా అధికారులు స్పందించం లేదు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో వ్యవహరించడం వలనే మా గ్రామంలో సమస్యలు ఎక్కువయ్యాయని కనీసం పండగల సమయంలో కూడా వీధి దీపాలు వెలిగడంలేదని, పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతీ రోజు చెత్త సేకరణ జరగడంలేదన్నారు. దాదాపు నెల రోజులుగా చెత్త సేకరణ జరగక గ్రామంలోని కూడల్లు, ఇంటి ఆవరణలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయి గ్రామంలోని వీధులన్నీ మురికి కూపంగా మారడంతో దోమలు, ఈగల బెడద ఎక్కువై వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తమ విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న కార్యదర్శి పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాలకు చెక్

– మంత్రి దామోదర రాజనర్సింహ



**(టేక్మాల్ ప్రజాజ్యోతి ప్రతినిధి):** హైదరాబాద్ – నాందేడ్ నేషనల్ హైవేపై అండర్‌పాస్ ల ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలని పలుమార్లు నేషనల్ హైవే అథారిటీకి మంత్రి విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో అండర్‌పాసుల, ఫ్లైఓవర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎన్‌హెచ్‌ఏఐ అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు ఎక్కడెక్కడ నిర్మించాలో నిర్ణయించడానికి పరిశీలన కోసం ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ (టెక్నికల్) బోడ దేవిలాల్, ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ (ఓ ఎం) మహేశ్, సైట్ ఇంజనీర్ కిరణ్, ఇతర ఉన్నతాధికారులు సోమవారం అందోల్‌కు వచ్చారు. యాక్సిడెంట్లు జరుగుతున్న ప్రాంతాలను స్వయంగా కారు నడిపి హైవే అధికారులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఆయా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫైఓవర్ల నిర్మాణ ఆవశ్యకతను అధికారులకు మంత్రి వివరించారు. అందోల్ నియోజకవర్గంలోని శివ్వంపేట, తాడ్‌దాన్‌పల్లి, అల్మాయ్‌పేట్ చౌరస్తా, బొడ్మట్‌పల్లి వద్ద యాక్సిడెంట్ స్పాట్లను అధికారులకు మంత్రి చూపించారు.ఎన్‌హెచ్ అధికారులను కూర్చోబెట్టుకుని, తానే స్వయంగా కారు నడుపుతూ అధికారులకు సూచనలు చేసారు.జోగిపేట్, డాకూర్ గ్రామాల వైపు నుంచి వచ్చే వాహనాలు నేషనల్ హైవే ఎక్కాలన్నా, నేషనల్ హైవే నుంచి ఈ గ్రామాల వైపు వెళ్లడానికి ప్రస్తుతం సర్వీస్ రోడ్డుపైనే సుమారు 6 కిలో మీటర్ల వరకూ ప్రయాణించాల్సి వస్తోంది. మధ్యలో యూటర్న్‌లు కూడా లేవు. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎన్‌హెచ్ అధికారులకు మంత్రి వివరించారు. అక్కడున్న పరిస్థితులను అధికారులకు చూపించి డాకూరు, జోగిపేట్ నుంచి వచ్చి పోయే వాహనాలకు నేషనల్ హైవే మీదకు ఎక్కడానికి, దిగడానికి 500 మీటర్ల దూరంలోనే యాక్సెస్ ఇవ్వాలని మంత్రి సూచించారు. దీనికి ఎన్‌హెచ్ అధికారులు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్,మాజీ అధ్యక్షులు సుబేదార్ మాన్ కిషన్, మండల రెవెన్యూ అధికారి తులసి రామ్, ఎంపీడీవో రియాజుద్దీన్, పంచాయతీ సెక్రటరీ కే. మౌనిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ యూసఫ్, మండల కో ఆప్షన్ మెంబర్ మజర్, జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మల్లారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి,ఆకుల పాపయ్య,భక్తుల కిషోర్, సర్వాణి లక్ష్మణ్ , ఎన్ఎస్యు ఐ జిల్లా అధ్యక్షులు మహేష్ రెడ్డి, జోగిపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి సంగయ్య,కంకర భరత్ భూషణ్, చీలపల్లి రవిశంకర్ కునదొడ్డి బాల్ రాజ్,భవాని అంజయ్య,కంకర మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణులకు నగదు బహుమతి

విద్యార్థుల్ని ప్రోత్సహించేందుకు నగదు అందజేత



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఆగస్టు 25** వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో నాల్లా చెరువు రమేష్ గౌడ్ నగదు బహుమతులను అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు గ్రామానికి చెందిన నాళ్ళ చెరువు రమేష్ గౌడ్ ప్రతి సంవత్సరం పాఠశాల నుండి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించేందుకు ముందుకు వచ్చారు. అందులో భాగంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు 45,000 నగదు బహుమతులను అందజేశారు.పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు అందించిన దాతలకు పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు సాంబయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జేపీఎస్ గా నియామకం అయి గ్రేడ్ 4 కార్యదర్శులు...



**మనోహరాబాద్, ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి)** కన్వర్ట్ అయిన పంచాయతీ కార్యదర్శులకు గతంలో వివిధ తేదీలలో గ్రేడ్ 4 ప్రొసీడింగ్స్ ఇచ్చిన విషయం విదితమే.. అయితే ఎఫెక్టివ్ డేట్ విషయంలో నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తయిన మరుసటి రోజు నుండి వారిని గ్రేడ్ 4 కార్యదర్శులుగా గుర్తించాలని పంచాయతీ రాజ్ కమిషనర్ కలెక్టర్లకు సూచించగా గౌరవ మెదక్ జిల్లా కలెక్టర్ గారు ఈ నెల 23 వ తేదీన ఇదే విషయాన్ని గౌరవ ఎంపీడీవో లను ఉత్తర్వుల ద్వారా ఆదేశించడం జరిగింది.. ఇందుకు జిల్లాలోనే మొట్ట మొదటగా గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా మనోహరాబాద్ ఎంపీడీవో గారు మండలంలోని 8 గురు జేపీఎస్ నుండి గ్రేడ్ 4 గా కన్వర్ట్ అయిన కార్యదర్శుల ఎఫెక్టివ్ డేట్ ను నిర్ధారిస్తూ వారికి ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగింది.. అలాగే వారి సర్వీస్ బుక్ లో ఎంట్రీ చేసి అట్టి వివరాలను ఎస్టీవో,తూప్రాన్ గారికి అందజేయడం జరిగింది.. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి , డిపివో గారికి,ఎంపీడీవో మనోహరాబాద్ గారికి జిల్లా కలెక్టర్ గారి ద్వారా ఆర్డర్ ఇప్పించే విషయంలో సహకరించిన జిల్లా అధ్యక్షుడు నరేందర్, కోశాధికారి రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర సెంట్రల్ ఫోరమ్ అధ్యక్షుడు సందిల బలరాం, జిల్లా అధ్యక్షుడు జంగం నగేష్ గారికి మండల కార్యదర్శులు, కాయితి సంతోష్, బండి రమేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం






- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారి
- రామాయంపేట, నిజాంపేట, నార్సింగి మండలాల్లో సభ్యత్వ సేకరణ

**రామాయంపేట, నిజాంపేట్ (మెదక్ ) ప్రజాజ్యోతి ఆగస్టు 25 :** మెదక్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షులు ఎ. శంకర్ దయాల్ చారి స్పష్టం చేశారు. సోమవారం రామాయంపేట, నిజాంపేట, నార్సింగి మండల కేంద్రాల్లో టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రామాయంపేట పట్టణ అధ్యక్షులు బసనపల్లి మల్లేశం ఆధ్వర్యంలో ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్ దయాల్ చారి జర్నలిస్టులకు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలను పరిష్కరించుకొని, హక్కులను సాధించుకోవచ్చని చెప్పారు. టీయూడబ్ల్యూజే ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా పనిచేయదని, పార్టీలకు అతీతంగా జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు మంచి పనులు చేస్తే స్వాగతిస్తామని, జర్నలిస్టులకు సమస్యలు సృష్టిస్తే మాత్రం ఎవరిపైనైనా పోరాటం చేస్తామని హెచ్చరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పొందని జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్లు మంజూరు అయ్యేలా, జర్నలిస్టులకు త్వరలోనే ప్రభుత్వం హెల్త్ కార్డులు మంజూరు చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీయూడబ్ల్యూజే ముందుండి పోరాడుతుందని ఆయన భరోసా ఇచ్చారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ.. యూనియన్ సభ్యులు కొత్త వారైనా, పాతవారైనా తప్పనిసరిగా, యూనియన్ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యులు మిన్ పూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా హాస్పటలల్లో పనిచేస్తున్నాయని, అవసరం ఉన్నవారు సంప్రదిస్తే, వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఐజేయు నేషనల్ కౌన్సిల్ సభ్యులు బుక్క అశోక్ మాట్లాడుతూ దాదాపుగా జిల్లాలో అన్ని మండలాలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయని, ఇంకా డబుల్ బెడ్రూంలో అందని మూడు నాలుగు మండలాల విలేకరులకు కూడా, డబుల్ బెడ్ రూమ్ లు అందే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంపటి సంతోష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఒక ధైర్యంగా టీయూడబ్ల్యూజే పనిచేస్తుందన్నారు. అనంతరం వివిధ జర్నలిస్టు సంఘాలకు చెందిన పలువురు జర్నలిస్టులు టీయూడబ్ల్యూజేలో చేరారు. వారికి శంకర్ దయాల్ చారి సభ్యత్వ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కోశాధికారి వూడెం దేవరాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, మాజీ రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దెల సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు అమరేందర్ రెడ్డి, పటేరి రాము, రాగి లింగం కట్ట ప్రభాకర్, బొంతల సత్యనారాయణ, బల్ల యాదగిరి, రామారపు యాదగిరి, కర్రే నరేందర్, నారాయణ, ప్రభుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ మానవత్వం

రోడ్డు గుంతను
మట్టితో నింపి మరమ్మతు
అధికారుల నిర్లక్ష్యం ప్రజల ఆగ్రహం



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 25 :** జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ కి అతి సమీపంలో నిత్యం ప్రజలు వెళ్లే రహదారి గుంతలు ఏర్పడి ఇబ్బందులకు గురైనా సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. మెదక్‌లో మున్సిపాలిటీ అధికారుల అసమర్థత, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం కారణంగా అధికారుల పనితీరు పట్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉర్దూ జర్నలిస్టులు దీని గురించి ఒక వార్తా కథనాన్ని ప్రచురించి, ప్రజలు మరియు బాటసారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన దురదృష్టవశాత్తు, మున్సిపాలిటీ కమిషనర్ మరియు మున్సిపాలిటీ అధికారులు గుంతను మరమ్మతు దేవా కర్ తన సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మతు పనిని చేపట్టి, ప్రజల సౌలభ్యం కోసం మెకానిక్‌గా మరియు కార్మికుడిగా పనిచేస్తూ, గుంతను మరమ్మతు చేశారు. మున్సిపాలిటీ అధికారులు ప్రజా సమస్యలపై అంత శ్రద్ధ చూపకపోవడం సిగ్గుచేటు. యజమానుల నుండి పన్నులు వసూలు, ఇళ్లను కొలతలు చేయడంలో చూపించే శ్రద్ధ సమస్యపై చూపకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా, తాపీ మేస్త్రిలుగా, కార్మికులుగా పనిచేస్తూ మానవత్వాన్ని చాటుకున్న ఆటో యజమానులు ముహమ్మద్ వాజిద్, బాల్ రాజ్ రఫీక్, ముజాహిద్, ఖాసిం, మక్సూద్ నర్సింలును మెదక్ పౌరులు ప్రశంసిస్తున్నారు. మాజీ కౌన్సిలర్ సయ్యద్ ఖ్వాజా సోహైల్ మొహియుద్దీన్, రబ్బీ దేవా, మాజీ కౌన్సిలర్ ముహమ్మద్ బాబర్, మాసన్, రషీద్, యూనస్

## పర్యావరణ పరిరక్షణకే మట్టి విగ్రహాలు

ఆనందంతో పాటు పర్యావరణం పాడవకుండా చూసుకోవడం మనందరి బాధ్యత

మట్టి విగ్రహాలు పూర్వం నుంచే మన సంప్రదాయంలో భాగం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్ ప్రజా జ్యోతి ఆగస్టు 25** కలెక్టర్ తూప్రాన్ మున్సిపల్ అల్లాపూర్ గ్రామంలో గణపతి మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలనే పూజించాలని ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని వివిధ రంగులతో, విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజకు ఉపయోగించరాదని, రంగు రంగుల విగ్రహాలు అత్యంత ప్రమాదకరమని, నిమజ్జనంలో జలజీవరాశులకు హాని చేస్తాయన్నారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మట్టి ప్రతిమ లను పూజించి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమవుదమని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి బాలకృష్ణ వారి బృందం తదితరులు పాల్గొన్నారు

## హల్ది వాగు వంతెన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పరిశీలన

సీజనల్ వ్యాధులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి

పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఆగస్టు 25** తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రత్నాపూర్ గ్రామంలో హల్ది వాగు వంతెన నిర్మాణ పనులు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా రత్నాపూర్ గ్రామంలో హల్ది వాగు వంతెన నిర్మాణ పనులు సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జాప్యానికి కల కారణాలు ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుంటూ, సత్వరమే వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని, పేదవారి సొంతింటి కల నెరవేర్చుకోవాలని అన్నారు. గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత తో పాటు కాచి చల్లార్చిన నీటిని తీసుకుంటూ, వేడివేడి ఆహార పదార్థాల్ని తీసుకోవాలని సూచించారు. మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు దరిచేరకుండా దోమల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారి**

**రామాయంపేట, నిజాంపేట, నార్సింగి మండల సభ్యత్వ సేకరణ**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్**

(టీయూడబ్ల్యూజే) సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షులు ఎ. శంకర్ దయాల్ చారి అన్నారు. సోమవారం రామాయంపేట, నిజాంపేట, నార్సింగి మండల కేంద్రాల్లో టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రామాయంపేట పట్టణ అధ్యక్షులు బసనపల్లి మల్లేశం ఆధ్వర్యంలో ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్ దయాల్ చారి జర్నలిస్టులకు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలను పరిష్కరించుకొని, హక్కులను సాధించుకోవచ్చని చెప్పారు. టీయూడబ్ల్యూజే ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా పనిచేయదని, పార్టీలకు అతీతంగా జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు మంచి పనులు చేస్తే స్వాగతిస్తామని, జర్నలిస్టులకు సమస్యలు సృష్టిస్తే మాత్రం ఎవరిపైనైనా పోరాటం చేస్తామని హెచ్చరించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పొందని జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్లు మంజూరు అయ్యేలా, యూనియన్ తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే జర్నలిస్టులకు త్వరలోనే ప్రభుత్వం హెల్త్ కార్డులు మంజూరు చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీయూడబ్ల్యూజే ముందుండి పోరాడుతుందని ఆయన భరోసా ఇచ్చారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ.. యూనియన్ సభ్యులు కొత్త వారైనా, పాతవారైనా తప్పనిసరిగా, యూనియన్ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యులు మిన్ పూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వం ఇచ్చిన




హెల్త్ కార్డులు కూడా హాస్పటలల్లో పనిచేస్తున్నాయని, అవసరం ఉన్నవారు సంప్రదిస్తే, వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఐజేయు నేషనల్ కౌన్సిల్ సభ్యులు బుక్క అశోక్ మాట్లాడుతూ దాదాపుగా జిల్లాలో అన్ని మండలాలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయని, ఇంకా డబుల్ బెడ్రూంలో అందని మూడు నాలుగు మండలాల విలేకరులకు కూడా, డబుల్ బెడ్ రూమ్ లు అందే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంపటి సంతోష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఒక ధైర్యంగా టీయూడబ్ల్యూజే పనిచేస్తుందన్నారు. అనంతరం వివిధ జర్నలిస్టు సంఘాలకు చెందిన పలువురు జర్నలిస్టులు టీయూడబ్ల్యూజేలో చేరారు. వారికి శంకర్ దయాల్ చారి సభ్యత్వ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కోశాధికారి వూడెం దేవరాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, మాజీ రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దెల సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు అమరేందర్ రెడ్డి, పటేరి రాము, రాగి లింగం కట్ట ప్రభాకర్, బొంతల సత్యనారాయణ, బల్ల యాదగిరి, రామారపు యాదగిరి, కర్రే నరేందర్, నారాయణ, ప్రభుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పందిరిని తొలగించే యత్నంలో విద్యుత్ షాక్ ఒకరు మృతి

**సికింద్రాబాద్ :** శుభకార్యం కోసం వేసిన పందిరిని తొలగిస్తున్న క్రమంలో విద్యుతఘాతానికి గురై ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన తిరుమలగిరి పిఎస్ పరిధిలోని సరస్వతి నగర్ లో చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందగా..మరో ముగ్గురికి గాయాలయ్యాయి. విద్యుతఘాదానికి గురైన వీడియోలు సీసీ కెమెరాలు నమోదయ్యాయి.రిసాలా బజారుకు చెందిన విజయ్ విష్ణు లక్కీ అనే ముగ్గురు వ్యక్తులు దీపక్ అనే వ్యక్తి వద్ద జీవనోపాధి కోసం టెంట్ హౌస్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. సరస్వతి నగర్ లో శుభకార్యం నిమిత్తం వేసిన టెంట్ తీస్తున్న క్రమంలో విద్యుతఘాతంతో విజయ్ అనే వ్యక్తి మృతి చెందగా..లక్కీ,విష్ణులకు గాయాలు అయ్యాయి. టెంట్ హౌస్ యజమాని దీపక్ ఆదేశాల మేరకు నిచ్చెన వేసుకుని టెంట్ తొలగిస్తున్న క్రమంలో టెంట్ హౌస్ ఇనుప రాడ్ కు విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా విద్యుతఘాతం జరిగింది.

## ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారు

**ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శ**

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు.ర్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు.

## భర్త భార్యను చంపాడు కానీ అతి కిరాతకంగా చంపాడు

**మల్కాజిగిరి డిసిపి పద్మజా రెడ్డి**

**హైదరాబాద్ :** భార్యను హతమార్చి ముక్కులు ముక్కలు చేసి మూసి నదిలో పడేసిన కేసు వివరాలు మల్కాజిగిరి డీసీనీ పద్మజా రెడ్డి మీడియాకు వెల్లడించారు. స్వాతి, మహేంద్ రెడ్డి ఇద్దరు లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. పెళ్లి అయిన తర్వాత ఇద్దరు మధ్య నాలుగు సార్లు గొడవలు జరిగాయి. ఒక సంవత్సరం క్రితం అమ్మాయి కి అబార్షన్ చేయించాడు. స్వాతి మళ్ళీ గర్భవతి అయింది. మెడికల్ చెకప్ తర్వాత ఇంటకి వెళ్తా అనగానే గొడవ పడి ఆమెను కొట్టాడు. బయటకు వెళ్లి ఇంటికి వచ్చాడు. ఆ తర్వాత ఆమెను కొట్టగా కళ్ళు తిరిగి కోమాలో పోయింది. ఆ తర్వాత గొంతు నులిమి చంపేశాడు బాడీ పార్ట్స్ అన్ని కోసేసి మూసి నదిలో పడేశాడని అన్నారు. మూడు సార్లు మూసి వద్దకు వెళ్లి శరీర భాగాలు పడేసాడు. ఆ తర్వాత తన భార్య కనబడటం లేదని మహేందర్ తన చెల్లికి విషయాన్ని చెప్పాడు. మహేందర్ చెల్లి భర్త నరేందర్ రెడ్డి కి అనుమానం కలిగి మిస్సింగ్ కింద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మహేందర్ బంధువు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ తో మహేందర్ రెడ్డిని అరెస్ట్ చేశాం. ఘటన జరిగిన స్థలంలో పలు ఆధారాలు సేకరించడనీ జరిగింది. స్వాతి బాడినా లేదా ర మరో మహిళ అని నిర్ధారణకు డిఎన్ఎ టెస్ట్ నిర్వహిస్తాం.

## మాజీ ఎమ్మెల్యే స్వర్గీయులు పి కిష్టారెడ్డి పదో వర్ధంతి పురస్కరించుకొని ఆయన సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్నన సీనియర్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహీం



**కల్హే ర్. 25. ఆగస్టు. ట ప్రజా జ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ శాసనసభ్యులు స్వర్గీయులైన పి. కిష్టా రెడ్డి వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ మండలం పంచగమ్మ గ్రామంలో ఆయన సమాధి వద్ద పూలు వేసి నివాళులు అర్పించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం వారితోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు మైనొద్దిన్ ఖురేషి, కత్తే ఓంకార్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అధ్యక్షులు కృష్ణ , జహీరాబాద్ డివిజన్ బాధ్యులు నవీన్ పాల్గొని నివాళులర్పించారు ఈ సందర్భంగా దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే పి కృష్ణారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గానికి నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచి అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పనులు చేపట్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు సౌకర్యం కల్పించారని ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్దుల్ రహీం మాట్లాడుతూ పేర్కొన్నారు ముఖ్యంగా మార్మ్మల గ్రామాల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు రోడ్డు సౌకర్యం వైద్యరంగంలో ఆసుపత్రి నిర్మాణాలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు విద్య రంగంలోనూ వెనుకబడిన నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఆయా మండలాల్లో పదవ తరగతి వరకు పాఠశాలకు అప్డేట్ చేసి పేద విద్యార్థులకు ఆదుకున్న ఘనత ఆయనకు దక్కిందన్నారు అదేవిధంగా పేద విద్యార్థులకు ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టలను మంజూరు చేయించి చదువుకునేందుకు అవకాశం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

## విద్యతో.. ఉత్తమ భవిష్యత్తు

**ప్రిన్సిపల్ హరిబాబు, ఎస్సై రంజిత్ రెడ్డి**

**నర్సాపూర్/కౌడిపల్లి (ప్రజాజ్యోతి)** విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే విద్య ఎంతగానో తోడ్పడుతుందని, తద్వారా విద్యతో ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని కళాశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు, ఎస్ఐ రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల పాఠశాల, కళాశాలలో ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై రంజిత్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలని, తమ యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. సమాజంలో గౌరవ మర్యాదలు దక్కాలంటే ఒక్క చదువుతోనే సాధ్యమవుతుందని విద్య యొక్క గొప్పతనాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నూతన మరియు పుర విద్యార్థులు పాల్గొన్నారు.